# ధవళ

ఘుడేటి అరుణ



"హలో"

"కెన్ అయ్ స్పీక్ టు మిస్ ధవళ?"

"వన్ మినిట్" రిసీవర్ పక్కన పెట్టి ప్యూన్‌ను పిలిచి చెప్పారు మేనేజర్ హెూళ్కా.

తొంభై సెకన్ల తరువాత వచ్చిన ధవళను హెూళ్కాగారు ఫైల్లో నుండి త లెత్తి చూసి మళ్ళీ తల దూర్చేశారు.

"హలో" ధవళ కంఠంలో మృదుత్వం.

"గుడ్‌మార్నింగ్! శేఖర్‌ను మాట్లాడుతున్నాను"

"గుడ్‌మార్నింగ్"

"నాన్న నా అభిప్రాయం త్వరగా చెప్పమంటున్నారు. కానీ నా అభిప్రాయం నాన్నకు చెప్పేముందు మీ నిర్ణయం కూడా తెలుసుందామని ఫోన్ చేశాను."

ధవళ కేబిన్ గ్లాసులోనుండి కౌంటర్‌వైపు చూసింది. కస్టమర్స్ చాలామంది ఉన్నారు. పక్క కౌంటర్‌లో చేసే సుమన ఈ రోజు లీవ్. ఇద్దరి వర్కూ ఈవేళ తనే చేయవలసి ఉంది.

"సాయంత్రం ఆరు గంటలకు మా ఇంటికి రాగలరా?" ఆ విషయం గురించి ఇపుడు మాట్లాడడం తనకు వీలు కుదర దన్న భావం ఆమె కంఠంలో స్ఫురించింది.

"మీ ఇంటికా?" అతని కంఠంలో స్వల్పమైన ఇబ్బంది.

"అవును! మీతో ఒక్క పది నిమిషాలు మాట్లాడాలి. మా ఇంట్లోనే కలుసుకుని మాట్లాడుకుంటే బాగుంటుంది కదూ" మృదువుగానే అయినా స్పష్టంగా చెప్పింది.

"సరే! సాయంత్రం మీ ఇంటికి వస్తాను. సీయూ" అతను ఫోన్ పెట్టేశాడు.

ధవళ ఫోన్ క్రెడిల్ చేసి త్వర త్వరగా తన సీటు వైపు నడిచింది.

** ** **

తలుపు తీసిన ధవళ చెల్లెలు సుభద్ర అతని వైపు ఒక్క సెకను విభ్రమంగా చూసి "రండి" అంది దారి ఇస్తూ.

లోపలికి నడిచాడు. "కూర్చోండి' అని చెప్పి వెళ్ళిం దామె.

కూర్చుంటూ టేబిల్ వైపు చూశాడు. తెలుపు, పసుపు రంగులలో ఉన్న రెండు గులాబీలు, ఆకులు అమర్చి ఉన్న ఆ చిన్న వేజ్‌ని చూసిన అతని వదనంలో చిరునవ్వు!

మూడు రోజుల క్రితం ధవళను చూడడానికి అమ్మ, నాన్న అక్క, బావతో కలసి వచ్చాడు తను! మళ్ళీ ఈ రోజు ఇలా...

కొద్ది సెకండ్ల తరువాత మంచినీళ్ళ గ్లాసుతో సుభద్ర, ఆమె వెనుక వాళ్ళ అమ్మగారు వచ్చారు.

"నమస్తే!" లేచి నిలబడుతూ అన్నాడు.

"నమస్తే! కూర్చోండి"

"ధవళతో మాట్లాడడానికి..."

వాల్ క్లాక్ వైపు చూసి అంది ఆమె, "బ్యాంకు నుండి రోజూ ఈ సమయానికి వచ్చేస్తుంది. ఈ రోజు ఎందుకో మరి ఆలస్యమైంది. వస్తూ ఉంటుంది" కాస్సేపు నిలబడి లోపలికి నడిచిం దామె. రెండు మ్యాగజైన్స్ అతని ముందు పెట్టి వెళ్ళింది సుభద్ర.

అడుగుల చప్పుడుకు మ్యాగజైన్ చూస్తున్న శేఖర్ త లెత్తి చూశాడు. "సారీ! ఈవేళ బ్యాంక్‌లో వర్క్ ఎక్కువ ఉండడంతో ఆలస్యమైంది! మీరు వచ్చి చాలాసేపైం దేమో!" లోపలికి వస్తూ అంది ధవళ.

"ఇవుడే వచ్చాను! ఫర్వాలేదు"

"అయిదు నిమిషాలలో వస్తాను! కూర్చోండి" అంటూ త్వర త్వరగా స్నానం చేసి అప్పటికే అమ్మ సిద్ధం చేసి ట్రేలో పెట్టిన టీ కప్పులను తీసుకు వచ్చింది.

"తీసుకోండి"

"థాంక్యూ" ఏలకుల సువాసనతో ఉన్న టీని మెల్లగా సిప్ చేస్తూ అన్నాడు "నాతో మాట్లాడా లన్నారు"

ఒక్క నిమిషం నిశ్శబ్దంగా ఉండి అంది "ఆదివారం సాయంత్రం మీరు వచ్చి నన్ను చూసి వెళ్ళిన తరువాత కాస్సేపటికి నాన్న అన్నారు, 'మీకు ఆఫీసులో ఎడిషనల్ ఇన్‌కమ్ వస్తుందని' ఈ విషయం ముందే ఎందుకు చెప్పలేదు అని అడిగాను. తనకూ ఆ రోజే తెలిసింది అన్నారు నాన్న" టీ త్రాగి కప్ ట్రేలో పెట్టింది.

"చిన్నప్పటినుండీ అమ్మ, నాన్న మాకు పూర్తి స్వేచ్ఛ ఇస్తూనే క్రమశిక్షణలో పెంచారు. నా కంటూ కొన్ని స్పష్టమైన అభిప్రాయా లున్నాయి. నాది కాని డబ్బు నా వద్ద ఉండడం నాకు ఇష్టం లేదు. నా భర్త కూడా ఈ విషయంలో అదే అభిప్రాయం కలిగి ఉండాలని కోరుకోవడంలో నాది అత్యాశ కాదు కదూ!"

అతనికి ఆమె ఉద్దేశం స్పష్టంగా అర్థమైంది. తాను జాబ్‌లో చేరి ఇంచుమించుగా సంవత్సరం



హిమాలయ పర్వత శ్రేణుల మధ్య అక్కడక్కడా కనిపించే పచ్చిక మైదానాలలో 15,000ల అడుగుల ఎత్తున నివసించే జడలబర్రె ఇది. ఇది వేటగాళ్ళ దాడికి చాలా భాగం అంతరించిపోయినా స్వల్ప సంఖ్యలో మాత్రమే అక్కడక్కడ కనిపిస్తున్నాయి. దీని శరీరం పైన గల వెంట్రుకలు అత్యంత శీతల సమయాలలో అంటే -40 డిగ్రీల ఫారెన్‌హీట్ వరకు రక్షణ కవచంలా పనిచేసి జడలబర్రెను రక్షిస్తాయి.

వల్లాల సుషుమ [బలపాల]

పైనే అయింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్నప్పుడే కాంపిటీటివ్ పరీక్షలకు హాజరవుతూ ఉండేవాడు. ఈ విధంగా వ్రాసిన నాలుగైదు పరీక్షలలోనూ ఒకదానిలో సెలెక్టయి చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగంలో చేరాడు. తన కంటూ ప్రత్యేకమైన అభిప్రాయాలు, సిద్ధాంతాలు ఏమీ లేవు. ఆడుతూ, పాడుతూ మామూలు తెలివితేటలతో చదువు సాగించి ఆపైన అదృష్టం కలసి రావడంతో వెంటనే ఉద్యోగంలో చేరగలిగాడు. చేరిన కొద్ది రోజులలోనే అర్థమైంది, కాంట్రాక్టర్లు వారి అవసరాల కోసం తాము అడగకపోయినా డబ్బు ఇచ్చి తమ ఆఫీసులో పనులు త్వరగా చేయించుకుంటారని! ఆ విధంగా తనకూ డబ్బు ముడుతూనే ఉంది. ఆ డబ్బును మరీ మరీ కావాలి అనీ తను అనుకోలేదు, అలాగని వద్దు అనీ అనలేదు. వాళ్ళు ఇచ్చింది తీసుకుంటూ ఉన్నాడు ఆ రోజు వరకూ.

అతని ఆలోచనలు క్రమంగా ఆమె వైపుకు మళ్ళాయి.

చామనఛాయలో ఉండి, సాధారణమైన అందంతో, నిరాడంబరమైన అలంకరణతో పెళ్ళి చూపుల రోజు తాను చూసిన ధవళ పట్ల తనకు ఇదీ అని స్పష్టంగా చెప్పలేని ఒక రకమైన ఇష్టం కలిగింది. దానికి ప్రేమ, ఆరాధన వంటి పదాలు తాను ఉపయోగించలేడేమో మరి! ఆ అమ్మాయిని ఇంటి కోడలిగా చేసుకుంటే బాగుంటుందని అమ్మా, నాన్న తనతో తమ అభిప్రాయం చెప్పారు కూడా! నాన్న తన ఉద్దేశమూ చెప్పమని అడిగినప్పటికీ, ఆమె అభిప్రాయం తెలుసుకున్న తరువాతనే నాన్నకు ఏ విషయమూ చెప్పవచ్చు నన్న భావంతో ఆమెకు ఫోన్ చేశాడు తను...

'ఆలోచించి మీరే చెప్పండి! ఈ ఒక్క విషయంలో తప్ప నాకు మ రే ఇతర అభ్యంతరమూ లేదు' అతని ప్రస్తుత ఆలోచనలకు అడ్డు తెర వేస్తూ అంది ధవళ, ఇక మాట్లాడడానికి ఏమీ లేదు అన్న భావం ధ్వనించేలా.

'నేను వస్తాను మరి! థ్యాంక్యూ' లేచి నిలబడి అప్రయత్నంగా నమస్కారం చేస్తూ అన్నాడు.

'థాంక్యూ'. ప్రతి నమస్కారం చేస్తూ అంది, తనూ లేచి నిలబడి.

** ** **

రెండు రోజుల తరువాత

మధ్యాహ్నం రెండు గంటల పది నిమిషాలకు కస్టమర్స్ అందరూ వెళ్ళిపోయిన తరువాత లంచ్ రూమ్ వైపు వెళ్ళబోతున్న ధవళతో చెప్పాడు, ప్యూన్ గోవిందం వచ్చి మీకు ఫోన్ అంటూ.

"హలో"

"శేఖర్‌ను మాట్లాడుతున్నాను. మీరు చెప్పిన విషయం గురించి ఆలోచించాను" ఎలాంటి ఉపోద్ఘాతమూ లేకుండానే అన్నాడు. కొద్ది సెకన్లు నిశ్శబ్దం. ఆమె మౌనంగా ఉండడంతో తిరిగి అన్నాడు, "మరి ఈ సంవత్సరం పైగా నాకు వచ్చిన అక్రమ ఆదాయం గురించి..."

"ఇంతకు పూర్వం మీ జీవన సరళి ఎలాంటిది అని నే నడగను! ఇక నుండి మీరు మీదైన జీవిత వంథాలో నీతిగా, నిజాయితీగా సాగిపోవడానికి దృఢం గా నిశ్చయించుకుంటే నాకు సంతోషకరమే."

అతని మనసు ఆనంద తరంగిణియే అయింది. "ఈ రోజు ఉదయమే మా సెక్షన్ ఆఫీసర్‌గారితో చెప్పాను. కాంట్రాక్టర్లతోను, అదనపు ఆదాయంతోను సంబంధం లేని సీటు ఇవ్వమని! ఒక్క నిమిషం చిత్రంగా నావైపు చూసిన ఆయన ఏ విధమైన ప్రశ్నలూ వేయకుండా నా సీటు మార్చగలనని హామీ ఇచ్చారు. మన పెళ్ళికి మీరు అంగీకరించడం చాలా ఆనందంగా ఉంది. ఈ రోజు వరకూ జీవితాన్ని గురించి స్పష్టమైన అభిప్రాయాలు లేని నాకు, మిమ్మల్ని చూసి మీతో మాట్లాడిన ఆ కొద్ది నిమిషాలు జీవితంలో నాకు కావలసిన దేమిటో స్పష్టంగా తెలిసింది. మీ అభిప్రాయాలను సున్నితంగా వివరించగలిగిన మీ వ్యక్తిత్వం నన్ను ఆకట్టుకుంది. ఈ రోజే నాన్నగారితో నా నిర్ణయం చెబుతాను. మీరూ మీ నాన్నగారితో చెబుతారు కదూ! థాంక్యూ" అతను ఫోన్ పెట్టేశాడు. సంభాషణ మరి పొడిగించకుండా.

ఆ తరువాత ఏమైందో న నన్నడక్కండి మరి!

ఈనాటి సినిమాలలో చూపే విధంగా, తెలుగు సాహిత్యంలో వివరించే విధంగా వారి మధ్య స్వీట్ నథింగ్స్ లేవు అపుడు. పార్కులకూ, రెస్టారెంట్లకూ, సినిమాలకు వా రేమీ కలిసి తిరగలేదు. పెళ్ళి చూపుల నుండీ, పెళ్ళి అయేవరకూ వారి మధ్య కేవలం ఆ సంభాషణే జరిగింది. అందం గురించి, ఆకర్షణ గురించిన అతిశయోక్తు లేమీ వారు మాట్లాడుకోలేదు. ఇది నిఝంగా నిజం. ★